**110వ అధ్యాయం**

# ١١٠ ـ بابُ تكثيرِ الأيدِي عَلَى الطَّعَامِ

# అన్నం తక్కువగా ఉండి తినేవాళ్ళు ఎక్కువమంది ఉంటే ఏం చేయాలి?

٧٥٥ ـ عن أبي هريرةَ رضيَ اللهُ تعالى عنه قالَ: قالَ رسولُ اللهِ ﷺ: «طَعَامُ الاثنَينِ كافي الثَّلاثَةِ، وَطَعَامُ الثَّلاثَةِ كافي الأربَعَةِ» متفقٌ عليه.

755. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : (కలిసి తింటే) ఇద్దరి అన్నం ముగ్గురికి సరిపోతుంది. ముగ్గురి అన్నం నలుగురికి సరిపోతుంది.

*(బుఖారీ - ముస్లిం)*

٧٥٦ ـ وعن جابرٍ رضيَ الله عنهُ قالَ: سمعتُ رسولَ اللهِ ﷺ يقُولُ: «طَعَامُ الوَاحِدِ يَكْفِي الاثنَينِ، وَطعَامُ الاثنَينِ يَكْفِي الأربَعَةَ، وطعامُ الأرْبَعَةِ، يَكْفِي الثَّمَانِيَةَ» رواه مسلم.

756. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు : (కలిసి తింటే) ఒక్కరి అన్నం ఇద్దరికి సరిపోతుంది. ఇద్దరి అన్నం నలుగురికి సరిపోతుంది. నలుగురి అన్నం ఎనిమిది మందికి సరిపోతుంది. (ముస్లిం)

*(ముస్లింలోని పానీయాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పై ప్రవచనాలు బంతి భోజనాల్లో శుభం అవతరిస్తుందని బోధిస్తున్నాయి. పైగా ఈ విధంగా కలిసి తినటం వల్ల పరస్పరం ప్రేమానురాగాలు పెంపొందుతాయి.